తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
26 జూన్ 2024 | పేజీలు : 08





# ఆర్టీసీలో డిజిటల్ పేమెంట్స్

- ఫోన్ పే, గూగుల్ పే, డెబిట్, క్రెడిట్ కార్డుతో బస్సుల్లోనే టికెట్లు జారీ
- విజయవంతంగా పూర్తయిన బండ్లగూడ పైలెట్ ప్రాజెక్ట్
- 70 మంది కండక్టర్లకు టికెట్ జారీ యంత్రాలు




**సిటీబ్యూరో, జూన్ 25 (జనం సాక్షి) :**
ఇకపై ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల కోసం చిల్లర వెతుక్కోవాల్సిన అవసరం లేదు. మరికొన్ని రోజుల్లో డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను ఆర్టీసీ వేగవంతంగా తీసుకురాబోతుంది. ఇకపై ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం, డెబిట్, క్రెడిట్ కార్డు స్వైపింగ్ తదితర అన్నీ రకాల పేమెంట్స్ విధానాలతో టికెట్లు జారీ చేయనున్నారు. సాధారణంగా బస్సు టికెట్ల జారీలో చిల్లర బెడద కారణంగా కండక్టర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహించి టికెట్ జారీ చేయడానికి గ్రేటర్ ఆర్టీసీ అధికారులు చర్యలు మొదలెట్టారు. అందులో భాగంగానే బండ్లగూడ డిపోను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 70 బస్సుల్లో టికెట్ జారీ యంత్రాలను కండక్టర్లకు అందజేశారు. 20 రోజుల నుంచి డిజిటల్ చెల్లింపులతోనే టికెట్లు జారీ చేశారు. ఆ యంత్రాల పనితీరులో ఏమైనా లోపాలున్నాయా? ఎంత సమయంలోపు పేమెంట్ అవుతుంది? స్కాన్ చేయడంలో ఇబ్బందులు ఉన్నాయా? తదితర సాంకేతిక సమస్యలపై ఆర్టీసీ స్టడీ చేసింది. ఈ ప్రాజెక్టులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని తేలింది. దీంతో నగర వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను తీసుకురాబోతున్నారు. అందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేశా రు. కాగా, గ్రేటర్‌లో 2841 బస్సులు ఉన్నాయి. వివిధ మార్గాల్లో 31,369 ట్రిప్పులు బస్సులు తిరుగుతాయి. ప్రతీ రోజు 20 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తాయి. బస్సుల్లో ఆన్‌లైన్ చెల్లింపుల ప్రక్రియ తీసుకురాబోతుండటం పై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 300 కోట్ల విదేశీ నిధులు దారిమళ్లింపు

**ఓమ్ సంస్థపై ఇడి దాడులు..కేసు నమోదు**

**హైదరాబాద్,జూన్25(జనం సాక్షి) :**
విదేశాల నుంచి వచ్చిన విరాళాలు పక్క దారి పట్టించిన వ్యవహారంలో సోదాలు జరిపిన ఈడీ.. ఆపరేషన్ మొబిలిటి (ఓమ్)పై మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసింది. తెలంగాణ సీఐడీ లో నమోదైన కేసు ఆధారంగా మరో కేసు నమోదు చేసిన ఈడీ అధికారులు మొత్తం 11 చోట్ల సోదాలు నిర్వహించారు. ఓమ్ సహా ఇతర సంస్థల పేరుతో విదేశాలకు చెందిన దాతల నుంచి రూ.300 కోట్లు సేకరించినట్లు ఈడీ పేర్కొంది. యూఎస్, కెనడా, యూకే, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, డెన్మార్క్, జర్మనీ, బ్రెజిల్, ఫిన్‌లాండ్, ఐర్లాండ్, మలేసియా, రుమేనియా, సింగపూర్, నార్వే సహా పలు దేశాల నుంచి నిధులు సేకరించినట్టు తెలిపింది. తాము నిర్వహిస్తోన్న సుమారు 100 పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, అనాథ పిల్లలకు సౌకర్యాలు కల్పిస్తామని ఈ విరాళాలు సేకరించినట్టు గుర్తించారు. విరాళాలను పక్కదారి పట్టించిన సదరు సంస్థ.. పాఠశాలల్లోని విద్యార్థుల వద్ద రూ.వెయ్యి నుంచి రూ.5వేల వరకు వసూలు చేస్తున్నట్టు సీఐడీ అధికారులు గతంలో గుర్తించారు. విరాళాల ద్వారా ఓమ్ సంస్థ తెలంగాణ, గోవా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రలో ఆస్తులు కొనుగోలు చేసినట్టు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. హైదరాబాద్‌లో 11 చోట్ల రెండ్రోజుల పాటు సోదాలు చేసిన ఈడీ అధికారులు.. ఆస్తులకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు, బినామీ కంపెనీల లావాదేవీల వివరాలు, డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## పందెం వాగు నాలాను పరిశీలించిన అధికారులు



**రాజేంద్రనగర్, జూన్ 25(జనం సాక్షి) :**
పందెం వాగు నాలా పరిరక్షణలో భాగంగా, ది సిటిజన్స్ కౌన్సిల్ వారి అభ్యర్థన మేరకు మంగళవారం రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. తానాషా నగర్ హుడా కాలనీ దగ్గర ఉన్న అంబుయన్స్ కోర్ట్ యార్డ్ బహుళ అంతస్తుల సముదాయం నుండి ఎంప్లాయిస్ కాలనీ వద్ద పందెం వాగు నాలా వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పైప్లైన్ పనులను పరిశీలించారు.వారితో పాటు మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, డి.ఈ జ్యోతి, పబ్లిక్ హెల్త్ సూపర్డెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ,సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు, కార్యదర్శి ఆరిఫ్, ఉప కార్యదర్శి ఉపేందర్ నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్, తానాషా నగర్ హుడా కాలనీ అధ్యక్షుడు రాజశేఖర్, ఎంప్లాయిస్ కాలనీ అధ్యక్షుడు పెంటారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మౌలిక సదుపాయాలు మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి పరచకుండా బహుళ అంతస్తు సముదాయాలకు అనుమతులు ఇచ్చిన కారణంగా ఇక్కడ స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మణికొండ పురపాలక సంఘానికి ఏకైక మురుగునీరు పారే వ్యవస్థ పందెం వాగు నాలా కావడంతో నాలాని బాక్స్ డ్రైన్ రూపంలో ఆధునికరణ అభివృద్ధి చేయకుండా పెద్ద పెద్ద బహుళ అంతస్తు సముదాయాల నుంచి వచ్చే మురుగు నీరుతో మణికొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయకుండా మునిసిపల్ శాఖ వారు బహుళ అంతస్తు సముదాయలకు అనుమతులు ఇవ్వద్దని విన్నవించారు.ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ మాట్లాడుతూ సమస్యను మొత్తం అవగాహన చేసుకున్నానని తప్పకుండా తన పై అధికారులకు ఈ విషయం తెలియజేస్తాసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

### శ్రీ చైతన్య పాఠశాలలో అనుమానాస్పద స్థితిలో

## విద్యార్థి మృతి



**స్కూల్ ఆవరణలో ఆందోళన చేపట్టిన విద్యార్థి బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు**

**కుత్బుల్లాపూర్ జూన్ 25 ( జనం సాక్షి)**
అనుమానాస్పద స్థితిలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల



# స్మశానం ఏర్పాటు కోసం నాసిన్ చెరువును పూడ్చేస్తున్నారు






కీసర,జూన్ 25 (జనంసాక్షి)
దమ్మాయిగూడ నాసిన్ చెరువు ను పూడ్చి స్మశాన వాటికను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందు కోసం రూ.30 లక్షలు కేటాయించారు. చెరువు ప్రాంగణంలో ఉన్న బఫర్ జోన్, ఎఫ్ టిఎల్ కు చెందిన 18 గుంటల భూమిలో తాత్కాలికంగా స్మశాన వాటిక నిర్వహిస్తున్న విషయం విధితమే.18 గుంటలకు తోడు చెరువు స్థలాన్ని మట్టితో పూడ్చివేసి, శవాలను కాల్చేందుకు అవసరమైన దిమ్మెలను, గదులను ఏర్పాటు చేసేందుకు కాంట్రాక్టర్ మంగళవారం పనులు ప్రారంభించారు. నాసిన్ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్మశాన వాటికను తరలించాలని సుమారు 16 కాలనీల ప్రజలు దశాబ్దకాలంగా పోరాటం చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తోపాటు కీసర మండల రెవెన్యూ అధికారులకు స్మశాన వాటికను ఇక్కడి నుంచి తరలించాలని, ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ లాభం లేకుండా పోయింది. గ్రామపంచాయతీ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి కల్పించినప్పటికీ దమ్మాయిగూడకు అవసరమైన, శాశ్వత స్మశాన వాటికను ఏర్పాటు చేయడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైంది. ఇక్కడి నుంచి స్మశాన వాటిక తరలిస్తామని చెబుతూనే, మరో పక్క 18 గుంటలలో స్మశాన వాటిక ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు తీసుకువచ్చారు. ఈ విషయంలో కొందరు కలెక్టర్ ను తప్పుదోవ పట్టించి, ఇతరులు తీసుకువచ్చినట్లు 16 కాలనీల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. నాసిన్ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్మశాన వాటికను, తొలగించాలని దశలవారీగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ అధికారుల్లో స్పందన కనిపించకపోవడం శోచనీయం. నాసిన్ చెరువును కబ్జా చేసి, ఏర్పాటు చేస్తున్న స్మశాన వాటికను తక్షణమే తొలగించాలని 16 కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా, చెరువు ప్రాంగణాన్ని పూడ్చి వేసే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. స్మశాన వాటిక పనులను చేపట్ట వద్దని కోరుతూ, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు.గుట్టు చప్పుడు కాకుండా పనులు ప్రారంభం

చిన్న పని ప్రారంభోత్సవానికి హడావుడి చేసే రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు స్మశాన వాటిక పనులు ప్రారంభోత్సవాన్ని మాత్రం, గుట్టు చప్పుడు కాకుండా పూర్తి చేసుకుని వెళ్లిపోయారు. చెరువు ప్రాంగణంలో దహన సంస్కారాల వల్ల, కమరు వాసనలు, పొగలతో చుట్టుపక్క కాలనీలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దహన సంస్కారాలు నిర్వహించేందుకు బ్యాగరీ లేకపోవడంతో, వర్షం పడినప్పుడు సగం వరకు దహనమై మిగిలిన శరీర భాగాలను కుక్కలు తీసుకువచ్చి కాలనీలలో వేస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

**బతుకమ్మకుంటగా నామకరణం...**

స్మశాన వాటిక తొలగించబడినది అప్పటి మంత్రి ఫిబ్రవరి 5, 2019 నాడు చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఇక్కడి నుంచి స్మశానవాటికను శాశ్వతంగా తొలగించబడినది. ఇట్టి స్థలానికి బతుకమ్మకుంటగా నామకరణం ప్రకటించారు.

కావున గ్రామస్థులు గమనించగలరని ప్రార్థన అన్ని ప్రచారం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి, నాసిన్ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్మశాన వాటికను తీసివేయాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పర్యటన

**రాజేంద్రనగర్, జూన్ 25(జనం సాక్షి) :**
నార్సింగి మున్సిపాలిటీని ఆదర్శవంతగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నార్సింగి మున్సిపల్ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి లో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్ యాదమ్మ కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికులు అన్ని వార్డుల్లో ఎప్పటికప్పుడు చెత్తను నిర్ణయిత సమయంలోపే శుభ్రపరచాలని, అలాగే పలు డిపార్ట్మెంట్ అధికారులతో ఎప్పటికప్పుడు అసంతృప్తి పనులను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో కుక్కల సంతతి నియంత్రణలో భాగంగా బ్లూ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో అంటీ రేబీస్ టీకాల ద్వారా కుక్కల సంతాన ఉత్పత్తి నియంత్రణలో వాహనంలో కుక్కలను తరలించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**చైర్‌పర్సన్‌ను కలిసిన ఆర్పిలు**

నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్పిలు డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్వాక్రా గ్రూప్ భవనం కొరకు మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ లను కలిసి కోరగా అందుకు కౌన్సిల్ సభ్యులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చండీయాగంలో భక్తులు పాల్గొంటే ముక్తి

- **వేద పండితులు వ్యాసాజుల గోపికృష్ణ శర్మ**
- **చిన్న షాపూర్‌లో భక్తిశ్రద్ధలతో ముగిసిన మహా చండీయాగం**

**మొయినాబాద్ జూన్ 25 జనం సాక్షి**
భక్తి భావం ప్రజలలో కలిగి ఉన్నప్పుడే దైవం మీ వెనువెంట ఉంటుందని ప్రతినిత్యం పూజలు నిర్వహించాలని వేద పండితులు శృంగేరి శారదా ఈశ్వరులు గోపికృష్ణ శర్మ అన్నారు గత ఐదు రోజులుగా మండల పరిధిలోని చిన్న షాపూర్ గ్రామంలో కళామందిర్ కు సంబంధించిన చలపతి నాగ కనుక దుర్గాప్రసాద్ వెంకట ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో ఆరాధన సుబ్రహ్మణ్యం వల్లి దేవసేన సమేత సు సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం తోపాటు మహా మంగళ హారతి చండీయాగం పేరుతో నిర్వహించారు ఈ చండి యాగం మొయినాబాద్ సమీపంలోని చిన్న షాపూర్ గ్రామ పరిధిలో ఐదు రోజులపాటు తమిళనాడు తమిళనాడుకు చెందిన వేద పండితులు పూజారులు మేళ తాళాలు బ్యాండ్ మేళాలను ఏర్పాటు చేశారు శర్మ వేద వారిది శ్రీ చండికా దుర్గా పరమేశ్వరి తోపాటు శృంగేరి శ్రీ శారద పీఠాధిస్వరులు ఉభయ జగదీశ్వరులు చతుర్వేద పరస్పర రుద్రోమాలను నిర్వహించారు దుర్గాప్రసాద్ కళ్యాణులు దంపతులతో కలిసి సుబ్రమణ్య కల్యాణోత్సవం శివపార్వతుల కళ్యాణం నిర్వహించిన అనంతరం చివరి రోజు మంగళవారం సహస్ర చండీయాగంలో మహా పూర్ణాహుతిని నిర్వహించారు ఈ సందర్భంగా చండీ పారాయణం చేస్తేనే మంత్రాలు వింటేనే చాలు మనం చేసుకున్న పాపాలన్నీ వైదొలుగుతాయని వేద పండితులు తెలిపారు అదేవిధంగా భార్య భర్తలు సుఖ సంతోషంతో కలిసిమెలిసి ఉండాలని కోరుకుంటారు అలాంటప్పుడు ఇలాంటి చండీయాగంలో భార్యాభర్తలు పాల్గొంటే ఎంతో మంచిదన్నారు వ్యాసాజుల గోపికృష్ణ ఆధ్వర్యంలో భాగ్యనగర్ సమీపంలో నిర్వహించిన సహస్ర చండీయాగం అమ్మవారి అనుగ్రహంతో జగద్గురు కాంచీపురం వర మహాలక్ష్మి వారు నిర్వహించిన ఈ యాగంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు పడాలని ఆయన అమ్మవారిని ప్రార్థిస్తూ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జంట నగరాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు డైరెక్టర్లు సినిమా విద్యావంతులు వేలాదిమంది చండీయాగంలో పాల్గొన్నారు



# విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని కళాశాలకు మంచి పేరు తేవాలి

**సింధు కళాశాల కరస్పాండెంట్ విజయదేవి రంగారావు**

**తాండూరు జూన్ 25(జనంసాక్షి)** విద్యార్థి విద్యార్థులు కష్టపడి చదువుకొని కళాశాలకు మరింత మంచి పేరు ఇవ్వాలని సింధు కళాశాల కరస్పాండెంట్ విజయదేవి రంగారావు పేర్కొన్నారు.మంగళవారంతాండూరు పట్టణంలో ని సింధు బాలికల కళాశాలలో సన్మాన కార్యక్రమంనిర్వహించారు. రాష్ట్ర స్టాహిలో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా సింధు బాలికల కళాశాలలో

ఉత్తమ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సింధు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థినిలు ఆఫ్సిన్ ఫాతిమా (బైపిసి)ఇంగ్లీష్ మీడియం సఫుర మహీన (సిఈసి) ఇంగ్లీష్ మీడయం ఇంప్రూమెంట్ పరీక్షలు రాశారు. విడుదలైన పరీక్షా ఫలితాల్లో అఫ్సిన్ ఫాతిమా(బైపీసీ-438/440),99శాతం సఫ్వాయా మహిన్ (సీఈసీ-493/500) 99శాతం మరియు ఇంగ్లీషులో కాకుండా తెలుగు మీడియం (బైపిసి) ఎస్ భవాని 430/440) లు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా మిగతా విద్యార్థులు కూడా వీళ్ళని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రస్థాయిలో సింధు బాలికల కళాశాల పేరు ఇప్పటి లాగానే నిలబెట్టాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలకు అభినందనలు తెలిపారు వచ్చే సంవత్సరం కూడా మేము ఎంసెట్ కోచింగ్ సింధు బాలికల కళాశాల లో నిర్వహిస్తామన్నారు. .అతిథిగా బాలికల కళాశాలలో చదువు తున్న విద్యార్థులు ఇంత కృషితో ఈ స్టేట్ ర్యాంకు సాధించిన పిల్లలతో పాటు వాళ్ళ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందరూ చొరవ తీసుకొని రాష్ట్రస్థాయిలో మన సింధు బాలికల కళాశాలకు పేర్లు తెచ్చినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల లెక్చరర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు ఉన్నారు.

# ఎమార్జెన్సీకి వ్యతిరేకంగా క్యాండిల్ ర్యాలీ



**మొయినాబాద్, జూన్ 25(జనం సాక్షి):**ఎమార్జెన్సీ కి వ్యతిరేకంగా బిజెపి మొయినాబాద్ మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి అధ్వర్యంలో మొయినాబాద్ మండల కేంద్రంలో క్యాండిల్ ర్యాలీ తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ ,బి.జె.వై.యం జిల్లా ప్రదాన కార్యదర్శి రాజమల్లేశ్ ,బీజేకేఎం జిల్లా కార్తదర్శి ప్రభాకర్ రెడ్డి ,ఎస్సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర భిక్షపతి ,నయి శ్రీనువాస్ ,మండల ప్రదాన కార్యదర్శి మాదవరెడ్డిఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు జె వెంకటేష్ ,ఓబీసీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ ,ఓబీసీ మండల ఉపాధ్యక్షుడు కుమ్మరి మహేందర్ ,బి.జె.వై.యం మండల ప్రధానకార్యదర్శి ఎల్లేష్ గౌడ్ ,నారాయణ్ రెడ్డి ,వినయ్ రెడ్డి ,రాజీ రెడ్డి ,గోపాల్ యాదవ్ ,మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఇండ్ల మధ్య కరెంటు వైర్ల సమస్యను పరిష్కరించండి



రాజేంద్రనగర్, జూన్ 25 (జనం సాక్షి)
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ని గాలి దొడ్డి వివేకానంద కాలనీలో పలు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గౌలి దొడ్డి వివేకానంద కాలనీలో త్రీ ఫేస్ విద్యుత్ కనెక్షన్ లు ఇస్తున్నామంటూ అధికారులు నమ్మబలికి ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో ఇండ్ల మధ్యనే వేలాడుతున్న వైర్ల తో పాటు పాదచారులు, వాహనదారులు ఎప్పుడు ఏమవుతుందో నని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఇవ్వకపోగా బిల్లుల మీద బిల్లు వేస్తూ అదనపు సర్ ఛార్జ్ విధిస్తున్నారని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకముందు ఎలక్ట్రిసిటీ, మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం స్పందించి తమ సమస్యను పరిష్కరించా లని గ్రామస్తులు కోరుతున్నారు.

# మైనర్ బాలికను మత్తుకు బానిసను చేసి ఐదుగురు యువకులు గ్యాంగ్ రేప్

## పోలీసుల అదుపులో నిందితులు..?

**మల్కాజిగిరి,జూన్25 (జనంసాక్షి) :**
ఓ మైనర్ బాలికను ఐదుగురు యువకులు కొన్ని నెలలుగా మత్తుకు బానిస చేసి అత్యాచారం చేసిన సంఘటన నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలులోకి వచ్చింది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ కు చెందిన మైనర్ బాలిక కుటుంబ సభ్యులతో కలిసి కాచిగూడ లో నివాసముంటున్నారు.ఆరవ తరగతి చదువుతున్న బాలిక ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువుకు దూరమై ఇంట్లో ఉంటుంది.నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న విజయ్ మైనర్ బాలికను ఫేస్ బుక్ లో పరిచయం చేసుకొని నేరెడ్ మెట్ ప్రాంతానికి తీసుకుని వచ్చి వారి స్నేహితులకు పరిచయం చేశాడు.స్నేహితులందరూ కలిసి మత్తులో ఉన్న బాలికపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక గర్భం దాల్చడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో పోలీసులు కేసును నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు.అయితే బాలిక ఆరో తరగతి వరకు చదువుకొని ఆ తర్వాత చదువు మానేసి ఇంట్లోనే ఉంటోంది. ఈ తరుణంలోనే బాలిక దగ్గర ఉన్న సెల్ ఫోన్ తీసుకొని అమ్మాయి తనకు పరిచయం ఉన్న విజయ్ కుమార్ (23) అనే యువకుడికి ఫోన్ చేసి మాట్లాడేది. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడడంతో విజయ్ ప్రతిరోజు వచ్చి ఒంటరిగా ఉంటున్న మైనర్ బాలికను తీసుకుని తాను ఉంటున్న నేరేడ్ మెట్ కు తీసుకు వెళ్లేవాడు.అక్కడ విజయ్ స్నేహితులైన బాలు(25), కృష్ణ(25), కిరణ్(24), అజయ్(25) లకు బాలికను పరిచయం చేశాడు.అప్పటికే యువకులందరికీ గంజాయి అలవాటు ఉంది. దీంతో ఆ యువకులందరూ కలిసి మైనర్ బాలికకు గంజాయి అలవాటు చేశారు. బాలిక మత్తులోకి జారుకోగానే ఆమెపై గ్యాంగ్ రేప్ చేశారు. ఇలా పలుమార్లు బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఓ రోజు బాలిక అనారోగ్యానికి గురి కావడంతో తల్లి కంగారుపడి ఆస్పత్రికి తీసుకువెళ్లింది. అక్కడ వైద్యులు మైనర్ బాలికను పరీక్ష చేసి చెప్పిన విషయాలు విని తల్లి ఒక్కసారిగా షాక్ గురైంది. దీంతో తల్లి మైనర్ బాలికను నిలదీసి అడుగగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తల్లి వెంటనే తన కూతురిని తీసుకొని వెళ్ళి కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది.కాచిగూడ, నేరెడ్ మెట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పరారీలో ఉన్న ఐదుగురు యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ప్రధాన నిందితుడు విజయ్ కుమార్ తో పాటు అతని స్నేహితులను నేరెడ్ మెట్ పోలీసులు అదుపులోకి తీసుకొని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినట్లు సమాచారం.కేసు విచారణ పూర్తి అయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**దౌల్తాబాద్ జూన్, 25(జనం సాక్షి):** దౌల్తాబాద్ మండల మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి గత వారంలో గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మంగళవారం రోజు మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా మండలంలోని అదే గ్రామానికి చెందిన ఎంపిటిసి శివమ్మ భర్త గత వారంలో మృతి చెందడంతో ఎంపిటిసి శివమ్మ కుటుంబాని పరామర్శించా రు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని తమ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని సహాయక సహకారాలు అందిస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మధు యాదవ్, జడ్పిటిసి కోట్ల మైపాల్, ప్రమోద్ రావు , వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, పాకిరప్ప, ఆశప్ప, మాజీ సర్పంచ్ శిరీష రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండలం లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధైర్యపకండి అండగా ఉంటా

## కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి



**కోడంగల్ జూన్25(జనం సాక్షి):** కోడంగల్ నియోజకవర్గ పరిధి లోని బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నెహ్రూ నాయక్ భార్య సుమిత్ర ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన సందర్భంగా మంగళవారం కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి పరామర్శించారు. ఆర్థిక సహాయం 50 వేల రూపాయల చెక్కు ను నెహ్రూ కు అందించారు.అనంతరం దౌల్తాబాద్ మండలం లోని మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి ఇటీవల గుండెపోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.మరణించిన ఇరువురి చిత్రపటాలకు నివాళులర్పించారు. అధైర్యపడవద్దనీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు మధుయాదవ్, కోట్ల యాదగిరి, దేశ్యానాయక్, గూని మల్లేష్ గౌడ్,లక్ష్మణ్ నాయక్, సోమ్ నాథ్,దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మైపాల్, ఎంపీటీసీ లు గుండుగారి తిరుపతయ్య, హీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి



**దౌల్తాబాద్ జూన్ 25, (జనం సాక్షి):** దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రోజున కళ్యాణ లక్ష్మీ కి సంబంధించిన 126 మంది లబ్ధిదారులకు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి ,కాడ ప్రత్యేక అధికారి సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. దౌల్తాబాద్,అల్లాపూర్ నీటూర్, నందారం, బాలంపేట్,తిమ్మారెడ్డి పల్లి,సూరయిపల్లి, గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ విజయ లక్ష్మి,ఎంపీపీ విజయ్ కుమార్, ఎంపిటిసి కేశవరెడ్డి , వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, ప్రమోద్ రావ్,వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, నర్సింహా,రెడ్డి శ్రీనివాస్,అధికారులు, వెంకట్ రాములు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చేవెళ్ల పోలీసులు



**చేవెళ్ల,జూన్ 25 (జనంసాక్షి)** ప్రస్తుతం సమాజంలో మానవత్వం కనుమరుగు అవుతున్న సమయంలో పోలీసులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పోలీసులు ప్రజల రక్షణకే కాదు వారికీ కష్ట సమయంలోను తోడుగా నిలుస్తున్నారు. పోలీసుల్లో కర్కశత్వమే కాదు కారుణ్యం కూడా ఉంటుందని నిరూపించారు చేవెళ్ల పోలీసులు. కఠినంగా ఉండటమే కాదు.. మంచి మనసు ఉంటుందని చాటుకున్నారు. తాజాగా చేవెళ్ల పోలీసులు తమలో ఉన్న మానవత్వం చాటుకున్నారు. రోడ్డుపై అచేతనంగా దుస్తులు లేకుండా ఉన్న మహిళను స్థానిక పోలీసులు గుర్తించారు. వెంటనే ఆమెను చేరదీశారు. ఆమెకు దుస్తులు కూడా వేశారు. అంతేకాదు, ఆకలితో ఆమెకు కడుపు నిండా అన్నం పెట్టారు. స్వయంగా వారి చేతులతో ఆమెకు తినిపించారు. మానవత్వం చాటుకున్న వారిలో పోలీస్ పెట్రోలింగ్ మొబైల్ సిబ్బంది డబ్ల్యూపీసీ మంజుల, జావిద్, పీసి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : జయశ్రీ

**ఇబ్రహీంపట్నం,జూన్ 25(జనం సాక్షి )**
విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఎలిమినేడు గ్రామ వాస్తవ్యులు ఉపాధ్యాయురాలు జయశ్రీ అన్నారు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న 70 మంది విద్యార్థులకు మరియు హరిజనవాడ విద్యార్థులు 40 మంది కి షూ సాక్స్ టై బెల్ట్ అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణ ఉపాధ్యాయులు రమ్య పార్వతి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ సహజమే

## తెలంగాణ రాష్ట్ర ఎస్టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ. పోచయ్య.





**మొయినాబాద్,జూన్ 25(జనం సాక్షి):**ఉద్యోగ రిత్య ఏ ఉన్నత స్థాయిలో ఉన్న పదవీ విరమణ అనేది ఉద్యోగులకు సహజమేనని తెలంగాణ రాష్ట్ర ఎసిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ. పోచయ్య అన్నారు. మండల పరిధిలోని అమ్డాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులగా సోమిశెట్టి నాగేష్ బాబు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక గ్రామస్తులు కలిసి పదవీ విరమణ సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యూ.పోచయ్య, మండల విద్యాధికారి ఎం. వెంకటయ్యలు పాల్గొని సోమిశెట్టి నాగేష్ బాబా, ఆయన సతీమణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగ రిత్య సహజమేనని అన్నారు. ఉద్యోగం చేస్తున్న సమయంలో ఉద్యోగులు తమ బాధ్యతను మరచిపోకుండా విధులు నిర్వహిస్తేనే గుర్తిస్తారని వారు అన్నారు. విద్యార్థుల పట్ల విద్యాబోధనలో సక్రమంగా విద్యను బోధిస్తే ఆ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు ఉపాధ్యాయులను ఎన్నటికి మరచిపోలేరన్నారు. తల్లిదండ్రుల తరువాత గురువే దైవంగా భావించే ఉపాధ్యాయులు నేటి సమాజంలో విద్యార్థులను అభివృద్ధిచేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించిన బాధ్యతతో విద్యార్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎన్ని ఉన్న ప్రభుత్వ పాఠశాలలే మిన్న అనే నినాదానికి ఇది నిదర్శమన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పెరిగిందని ఆ విద్యార్థులు మన కుటుంబ సభ్యులుగా భావించి ఆ పిల్లల ఎదుగుదల కోసం శ్రమించాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హిమాయత్నగర్ అంజనేయులు, అమ్డాపూర్ రేణుక, అమ్డాపూర్ ఎంపీటీసీ రవీందర్రెడ్డి, పాఠశాల కోఆప్షన్ సభ్యులు వడ్ల నర్సింహ్మాచారి, బూర్గు గోపికృష్ణారెడ్డి, ఏఏపిసి చైర్మన్ అశ్విని, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, బందయ్య, గోపాల్, సత్యనారాయణరెడ్డి, మెహర్ ఉన్నీసాబేగం, అమ్డాపూర్ గ్రామస్తులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రెట్ అగ్రో లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

**ఖైరతాబాద్, జూన్ 25 (జనం సాక్షి) :** అగ్రికల్చర్, కాంటాక్ట్ ఫార్మింగ్, గ్రీన్ హౌస్ టెక్నాలజీ వ్యాపార దిగ్గజం స్ప్రెట్ అగ్రో లిమిటెడ్ రూ.44.87 కోట్ల రైట్స్ ఇష్యూను ఈనెల 24న ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడు దల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ..ఈ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూరుస్తాయని అన్నా రు. ఆన్-మార్కెట్ హక్కుల ఉపసంహరణకు జూ లై 8న చివరి తేదీ అని తెలిపారు.

## వేరియంట్లలో అందుబాటులోకి మారుతి ఫ్రాంక్స్ వెలాసిటీ

**ఖైరతాబాద్, జూన్ 25 (జనం సాక్షి) :** మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్(ఎంఎస్ఐఎల్) ఎఫ్ఆ ర్ఓఎన్ఎక్స్(ఫ్రాంక్స్) వెలాసిటీ ఎడిషన్ను ఎస్. యూ.వి 14 వేరియంట్లలో విస్తరించిందని మారు తి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మంగ ళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వెలాసిటీ ఎడిషన్ పెట్రోల్, సీఎన్ జీ, పవర్ట్రేన్ ఆప్షన్ల విస్తరిం చడానికి మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్లతో ఎంచుకోవచ్చన్నారు. ఫ్రాంక్స్ 'షేప్ ఆఫ్ న్యూ' ఫిలా సఫీ ఫ్యూచరిస్టిక్ డిజైన్, అత్యాధునిక సాంకేతికత, తగినంత గ్రౌండ్ క్లియరెన్స్, కమాండింగ్ ఉనికిని ఏకీకృతం చేస్తుందన్నారు. ఆకట్టుకునే ఫీచర్లు, ఆధునిక కాంపాక్ట్ ఎస్యూవీ కోసం చూస్తున్నవారికి ఇది డిమాండ్ ఉన్న ఎంపికగా మారిందన్నారు.

## నేరేడ్ మెట్లో ఉచిత వినికిడి పరీక్షలు

**మల్కాజిగిరి జూన్ 25 (జనం సాక్షి)** హెలెన్ కెల్లర్ 144వ పుట్టినరోజు సందర్భంగా నేరేడ్ మెట్ లోని హెలెన్ కెల్లర్స్ ఇనిస్టిట్యూట్ లో ఉచిత వినికిడి పరీక్షలు ఈనెల 26 నుండి 29 వరకు నిర్వహిస్తున్నామని ఇనిస్ట్యూట్ ఫౌండర్ ఉమర్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టిన 15 రోజుల శిశువు నుండి వృద్ధుల వరకు వినికిడి పరీక్షలు, కౌన్సిలింగ్ ఉచితంగా నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే నిరుపేద బధిర పిల్లలకు ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్య హాస్టల్ వసతులు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఈనెల 29వ లోపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బధిర విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరారు.



## నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ మేయర్

**కుత్బుల్లాపూర్ జూన్ 25( జనం సాక్షి)** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్ మంగళవారం నిజాంపేట్ లోని ప్రభుత్వ పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆట స్థలము, బోర్ వెల్, బెంచీలు, తరగతి గదుల మరమ్మతు తదితర వసతులను కల్పించాలని డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ధనరాజ్ యాదవ్ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పీఎం నిధులతో మంజూరైన సైన్స్ ల్యాబ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలలో స్టేషనరీ వ్యాపారం

- విద్యా హక్కు చట్టాన్ని నీరు గారుస్తున్న ప్రైవేటు పాఠశాలలు
- చూసి చూడనట్టు వదిలేస్తున్న మండల విద్యాధికారులు
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులువై.ప్రణయ్

**శంషాబాద్, జూన్ 25 (జనంసాక్షి)** శంషాబాద్ మున్సిపాలిటీ మండల పరిధిలో ప్రైవేటు పాఠశాలలో స్టేషనరీ వ్యాపారం జోరుగా సాగుతుంది. విద్య హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు. చూసి చూడనట్టు వదిలేస్తున్న మండల విద్యాధికారులు. శంషాబాద్లో ప్రయివేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్త కాలు ఇతర స్టేషనరీ వస్తువులను అమ్మకానికి అను మతులు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకో వాలని ఎస్ఎఫ్ఎస్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. "పాఠశాలలో అక్రమ వ్యాపారాన్ని నిరసిస్తూ మంగళవారం శంషాబా ద్లోని యూరో కిడ్స్ పాఠశాలలో ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో పుస్తక విక్రయాన్ని అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఎస్ఐ విద్యార్థి నాయకులు పాఠశాల లోపల అమ్ముతున్న పుస్తకాలను బయటికి తీసుకొచ్చి ఆందోళన చేపట్టారు. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ అనేక స్టేషనరీ వస్తువులను అమ్ముతున్న చూసి చూడనట్టుగా వదిలేస్తున్న మండల విద్యాధికారులు. విద్యా హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కొరడా ఝులిపించవలసిన విద్యాధికారులు, ఫిర్యా దులు చేస్తే తప్ప తనిఖీలు నిర్వహించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలకు తెలియజేస్తున్నారు. ప్రణయ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్ అమ్మడం జీఓ నంబర్-1 ప్రకారం చట్ట విరుద్ధమని అన్నారు.




విద్యను వ్యాపార మయం చేస్తూ ప్రయివేట్ పాఠ శాలలు విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి ప్రయివేట్ పాఠశాలల స్టేషనరీ వ్యాపారాలను పుస్తకాల దందాను ఆపాలన్నారు. అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కౌశిక్, తరుణ్, శ్రీకాంత్,అర్జున్, ప్రసాద్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దొంగిలించిన 60 సెల్ ఫోన్లు స్వాధీనం

## బాధితులకు అందజేత

**శేరిలింగంపల్లి, జూన్ 25 (జనం సాక్షి) :** వివిధ మహిళలు, వ్యక్తుల నుండి దొంగిలించబడిన 60 మొబైల్ ఫోన్లను సబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకొని మంగళవారం బాధితులకు అందజేశారు. ఈ మేరకు సైబరాబాద్ క్రైమ్స్ విభాగం డిసిపి నరసింహ ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసివివరాలను వెల్లడించారు. ఈ మధ్యకాలంలో విలువైన మొబైల్ ఫోన్లను దొంగిలించడం, వాటిని ఆఫ్రికా దేశాలకు చౌకగా అమ్మేయడం కొన్ని మాఫియా ముఠాలు వ్యాపారంగా మార్చుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గత ఏప్రిల్, 2023 లో సిఈఐఆర్ పోర్టల్ ను సాంకేతికంగా




అభివృద్ధి చేసి దేశవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలో దానిని వినియోగించుకునేందుకు మంజూరు చేయడంతో మొబైల్ ఫోన్లను తస్కరించే దొంగల పాలిట సిఈఐఆర్ ప్రాణ సంఘటనగా మారింది. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫోన్ కు సంబంధించిన వివరాలను నమోదు చేయించి కేసును రిజిస్టర్ చేస్తే మొబైల్ ఫోన్ ఎక్కడ వాడినా దొంగిలించిన వ్యక్తి లొకేషన్ ను చూపించి దొంగలను పట్టుకోవడానికి ఈ పరిజ్ఞానం ఉపయోగపడుతుందని డిసిపి వివరించారు. ఇందులో భాగంగా గత 20 రోజుల వ్యవధిలో సైబరాబాద్ పరిధిలో దొంగిలించబడిన 60 మొబైల్ ఫోన్లను స్వాధీన పరచుకొని బాధితులకు అందజేయడంతో వారంతా హర్షం వ్యక్తం చేసినట్లు బిజెపి నరసింహ పేర్కొన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న తరుణంలో ఎన్ని ఆర్పి పోర్టల్ లో, సిఈఐఆర్ పోర్టల్ లో లేదా 1930 కి డయల్ చేసి వివరాలను నమోదు చేయిస్తే సాధ్యమైనంతవరకు మొబైల్ దొరికే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్, ఆంజనేయులు, ఎస్సై రూప తదితరులను డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.

# 5 వేల మందితో సహజ యోగ మహోత్సవం




**శేర్లింగంపల్లి జూన్ 25 (జనంసాక్షి) :** పరమపూజ్య శ్రీ మాతాజీ నిర్మలా దేవి స్థాపించిన సహజయోగ ప్రస్తుతం సుమారు 170 దేశాలకు విస్తరించి సహజయోగ ధ్యాన కేంద్రాలకు కారణభూ తమైందని సహజ యోగ రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరు కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లిలో మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది కుల, మత, ప్రాంత, భాష, వయస్సుతో నిమిత్తం లేకుండా సహజయోగ సాధన చేస్తూ దైనందిన జీవితంలో తాము ఎదుర్కొం టున్న శారీరిక, మానసిక, భావోద్వేగ సమస్యలను పరిష్కరించుకుంటూ ఆధ్యాత్మికమైన సంతృప్తిని పొందు తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి మన షికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతతను మరియు ఆనందాన్ని అందించటానికి, హైదరాబాద్ రియలైజేషన్ టూర్ ని పెద్ద ఎత్తున నిర్వహించటానికి ప్రణాళిక సంసిద్ధం చేసినట్టు తెలిపారు. సహజ యోగ కార్యక్రమం జూన్ 26 నుండి జూన్ 30 వరకు నిర్వహి ంచడం జరుగుతుందని, దాదాపు 5 వందలమంది ప్రతినిధులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల విదేశాల నుండి, వచ్చి పాల్గొనబోతున్నారని వివరించారు. నాలుగు రోజులు ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు సహజయోగా పరిచయ కార్యక్రమాలు స్ట్రెస్ మేనేజ్ మెంట్ సెషన్స్ ని వివిధ కళాశాలల్లో మరియు పాఠశాలలో నిర్వహించబోతు న్నట్టు గౌరు కృష్ణ పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం మెగా సహజయోగ పరిచయ మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జూన్ 28న సాయంత్రం 5 గంటలకు, నిజాంకాలేజ్ గ్రౌండ్స్ జూన్ 29 సాయంత్రం 5 గంటలకు, 30వ తేదిన పీజేఆర్ స్టేడియం చందానగర్లో సాయంత్రము 5 గంటలకు సహజయోగ కార్యక్రమాలు నిర్వహించబో తున్నట్టు గౌరు కృష్ణ తెలిపారు. హైదరాబాద్ మరియు తెలంగాణ లో వున్న ప్రతీ ఒక్కరిని సహజయోగ పరిచయకా ర్యక్రమాలకు ఆహ్వానించడం జరుగుతుం దని, సహజయోగద్వారా వచ్చే అన్ని రకాల ప్రయోజ నాలను ఆస్వాదించ వలసిందిగా పిలుపునిచ్చారు. సహజ యోగ అభ్యాసం ఎప్పుడైనా, ఎక్కడైనా ఉచితమని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని గౌరీ కృష్ణ తెలిపారు.



## ఘనంగా అన్నదాన కార్యక్రమం

**శామీర్ పేట జూన్ 25 (జనంసాక్షి)** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# అండర్ పాస్‌లకు బదులుగా ఫ్లైఓవర్‌లు నిర్మించాలి




## కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, జూన్ 25 (జనంసాక్షి)**

ఆర్అండ్‌బి, రోడ్డు రవాణా శాఖ అధికారులు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అండర్ పాస్ నిర్మాణాలు చేపడుతున్నారని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామరంగారెడ్డి ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. వనస్థలిపురం పనమా చౌరస్తా వద్ద నిర్మిస్తున్న అండర్ పాస్ పనులను వెంటనే నిలిపివేసి అండర్ పాస్‌కు బదులుగా ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్ నియోజకవర్గం కార్పొరేటర్లు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అండర్ పాస్ నిర్మించడం వలన రోడ్డు ఇరువైపులా ఉన్న కమర్షియల్ షాప్స్ వారికి వ్యాపారం తగ్గిపోతుందని, అంతేకాకుండా ఆ పరిసర ప్రాంతాల కాలనీ వాసులకు కూడా పలు సమస్యలు ఏర్పడతాయని, అండర్ పాస్‌లకు బదులుగా ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని వారు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, వనస్థలిపురం డివిజన్ బీజేపీ అధ్యక్షులు నూతి శ్రీనివాస్ జక్కిడీ ప్రభాకర్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ ,వివిధ కాలనీల సంక్షేమ నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్

## ఏబీవీపీ తాండూరు నగర శాఖ

**తాండూరు జూన్ 25(జనంసాక్షి)**

నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్ కు పిలుపునిస్తున్నట్టు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ గౌడ్ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కలిపించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవా లన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అధిక ఫీజులు వసూలు చేస్తూ, అక్రమంగా బుక్స్ అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌కు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి వినోద్, శ్రీనివాస్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# ఆదిభట్ల నుండి టీసీఎస్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం

## మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం జూన్ 25(జనంసాక్షి)**

ఆదిభట్ల మున్సిపాలిటీ లో విద్యుత్ అధికారులతో కలిసి పాల్గొన్న అదిబట్ల మున్సిపల్ చేర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆదిభట్ల బస్ స్టాప్ నుండి టిసిఎస్ వరకు ఉద్యోగులు మరియు ప్రజల సౌకర్యార్థం, భద్రత కొరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం త్వరలో ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. త్వరలో నాదర్గుల్ నుండి ఆదిభట్ల వరకు లైటింగ్ ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, నాయకులు పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

**రాజేంద్రనగర్, జూన్ 25(జనం సాక్షి)**




మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో పలు సమస్యలు పరిష్కారం కోసం, జరగవలసిన అభివృద్ధి పనుల నిమిత్తం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సాయి బాబా నగర్ వడ్డెర బస్తీలో నెలకొన్న నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులు కోసం తాగు నీరు, తదితర సమస్యలు, కాలనీలో మౌలిక వసతుల సమస్యలు పరిష్కారం కోసం జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ పనులు మంజూరు కావడంతో పనులను శరవేగంగా జరిపించాలని, పలు కాలనీ లో త్రాగునీరు సమస్య పై జలమండలి అధికారులతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో సంతు గౌడ్, మధుసూధన్ రెడ్డి, మధు, ఎన్ను శంకర్, రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, తలారి చిన్న, పాండు యాదవ్, ఎఇ. నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ఖాదర్, సూపర్వైజర్ లోక్ నాథ్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



**శామీర్ పేట్ జూన్ 26 (జనంసాక్షి):**

మూడు చింతలపల్లి రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులతో రైతుభరోసా స్కీంకు సంభందించి రైతులతో చర్చించారు. వానకాలంలో సాగు చేసే అన్ని పంటలలో రైతులు తీసుకోన వలసిన జాగ్రత్తల గురించి శాస్త్ర వేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ మేరి రేఖ, ఏడిఎ వెంకటునురెడ్డి, వ్యవ సాయ అధికారి కృష్ణవేణి, శామిర్ పేట్, కీసర, ఘటకేసర వ్యవసాయ అధికారు లు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.